# Visit of Vice President of India to Cambodia (11-13 November 2022)

November 13, 2022

## కంబోడియాలో భారత ఉప రాష్ట్రపతి పర్యటన (11-13 నవంబర్ 2022)

నవంబర్ 13, 2022

1. భారత ఉప రాష్ట్రపతి గౌరవనీయ శ్రీ జగ్‌దీప్ ధన్‌కర్ 2022 నవంబర్ 11-13 తేదీల్లో కంబోడియాను సందర్శించారు. ఈ పర్యటన విజయవంతంగా, ఫలప్రదంగా జరిగింది. పర్యటన సందర్భంగా 2022 నవంబర్ 12న ఆయన ఆసియాన్-భారత్ (ASEAN-India) స్మారక సదస్సులో పాల్గొన్నారు. 2022 నాటికి ఆసియాన్-భారత్ సంబంధాలు ప్రారంభమై 30 ఏళ్లు, ఆసియాన్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రారంభమై 10 ఏళ్లు అవుతోంది. ఆసియాన్-భారత్ సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేర్చడంలో సదస్సు కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన అంశాలను వివరిస్తూ ఒక సంయుక్త ప్రకటనను జారీ చేశారు.

2. గౌరవనీయ ఉప రాష్ట్రపతి 2022 నవంబర్ 13న 17వ తూర్పు ఆసియా సదస్సు (EAS)కు కూడా హాజరయ్యారు. ప్రాంతీయంగా దిగ్గజ నేతల సారథ్యంలో నడిచే వేదికగా EAS ప్రాధాన్యతను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. అలాగే అనుసరణీయంగా, పటిష్ఠంగా, ఉత్తేజకరమైనదిగా దీన్ని మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత నేవిగేషన్ మరియు ఓవర్‌ఫ్లయిట్ విషయంలో సరళతర, బహిరంగ, సమ్మిళిత, మరియు నియమాల ఆధారితమైనదిగా ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు EAS కీలక వేదిక కాగలదని ఆయన చెప్పారు. ఇండో-పసిఫిక్‌లో ఆసియాన్ కేంద్ర బిందువుగా కొనసాగేందుకు భారత్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. IPOI (ఇండో-పసిఫిక్ ఓషియన్స్ ఇనీషియేటివ్)తో AOIP (ఆసియాన్ అవుట్‌లుక్ ఆన్ ది ఇండో-పసిఫిక్) కలయిక ఆధారంగా పరస్పర సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని పిలుపునిచ్చారు. తీర ప్రాంత గస్తీ, HARD, సముద్ర వనరుల సుస్థిర అభివృద్ధి వంటి అంశాల్లో EAS అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ చేపడుతున్న కార్యకలాపాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. EAS మరియు ఇండో-పసిఫిక్ దాటి ఆహార మరియు ఇంధన భద్రత పెరుగుతోండటాన్ని గౌరవనీయ ఉప రాష్ట్రపతి వివరించారు. అలాగే 2023ను అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా జరుపుకోవడంలో EAS సభ్యులు పూర్తిగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

3. ఈ పర్యటన సందర్భంగా, కంబోడియా రాజు, ప్రధాని, సెనేట్ ప్రెసిడెంట్‌లతో కూడా గౌరవనీయ ఉప రాష్ట్రపతి సమావేశమయ్యారు. తమ కష్టకాలాల్లో సహా అన్ని సమయాల్లోనూ తమ దేశానికి భారత్ అందిస్తున్న తోడ్పాటును ఈ సమావేశాల్లో కంబోడియా నేతలు కొనియాడారు.

4. గౌరవనీయ ఉప రాష్ట్రపతి మరియు ప్రధాని హున్‌సెన్ సమక్షంలో సంస్కృతి, జీవవైవిధ్యం మరియు ఆరోగ్య రంగాలకు సంబంధించి మూడు అవగాహన ఒప్పందాలు (MOUలు) అలాగే ఒక ఫైనాన్సింగ్ అరేంజ్‌మెంట్ కుదిరాయి.

5. కంబోడియాలోని మూడు జిల్లాలు మరియు ఒక కమ్యూన్‌లో డీమైనింగ్ కోసం గౌరవనీయ ఉప రాష్ట్రపతి 426,000 డాలర్ల సహాయాన్ని ప్రకటించారు. అలాగే కంబోడియాకు సంబంధించిన ITEC స్లాట్‌లను 200 నుండి 250కి, ICCR స్కాలర్‌షిప్‌లను 30 నుండి 50కి పెంచారు.

6. ఈ పర్యటన సందర్భంగా గౌరవనీయ ఉప రాష్ట్రపతి వియత్నాం ప్రధానితో కూడా భేటీ అయ్యారు. ద్వైపాక్షిక మరియు బహుళపక్ష అంశాలపై చర్చించారు.

7. గౌరవనీయ ఉప రాష్ట్రపతి సీమ్ రీప్‌లోని సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలైన టా ప్రోమ్ ఆలయం మరియు ఆంకోర్ వాట్ ఆలయాలను సందర్శించారు. ఆయా సాంస్కృతిక వారసత్వ సైట్లలో ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న పునరుద్ధరణ మరియు పరిరక్షణ పనులను ఆయన పరిశీలించారు.

8. టా ప్రోమ్ ఆలయంలో హాల్ ఆఫ్ డ్యాన్సర్స్‌ను ఆయన ఆవిష్కరించారు. టా ప్రోమ్ పరిరక్షణ మరియు పునరుద్ధరణను ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మరియు APSARA (అథారిటీ ఫర్ ది ప్రొటెక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఆంకోర్ అండ్ ది రీజియన్ ఆఫ్ సీమ్ రీప్) కలిసి భాగస్వామ్య ప్రాజెక్టుగా చేపట్టాయి. 2011 నుండి ఈ పనులు జరుగుతున్నాయి. భారత్ ప్రస్తుతం 3వ దశ పునరుద్ధరణ మరియు పరిరక్షణ పనులు చేపడుతోంది.

9. ఆంకోర్ వాట్ ఆలయ కాంప్లెక్స్ అనేది UNESCO (యునెస్కో) ప్రపంచ వారసత్వ సంపదగా పరిగణించబడుతోంది. కంబోడియా సమకాలీన చరిత్రలో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో 4 మిలియన్ డాలర్ల వ్యయంతో 1986-1993 మధ్య కాలంలో ఆంకోర్ వాట్ పునరుద్ధరణ మరియు పరిరక్షణను భారత్ చేపట్టింది.

10. ఆసియాన్ సభ్య దేశాలు, ముఖ్యంగా కంబోడియాతో పటిష్టమైన సంబంధాలను పునరుద్ధాటించడానికి గౌరవనీయ భారత ఉప రాష్ట్రపతి పర్యటన తోడ్పడింది.

**నామ్ పెన్**

**నవంబర్ 13, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.